# మళ్ళీ వచ్చిన తొలిరాత్రి

బుద్ధ యజ్ఞమూర్తి



భార్యకీ, భర్తకీ మధ్య ఏదో చిన్న విషయమై గొడవ పడినప్పుడు ఒకరి మీద ఒకరికి ఎంత కోపం వస్తుందో, ఆ కోపతాపాలు పోయి ఇద్దరూ మళ్ళీ ఒకరికొకరు క్షమాపణలు కోరుకున్నప్పుడు అంత హాయి కలుగుతుంది.

★ ★ ★

"ఏమండీ! వాడుకునే చీరలన్నీ పాతబడి చిరిగిపోతోవున్నాయండీ. ఒక్క చీర తీసుకురండి. లేకపోతే ముప్పయి అయిదు రూపాయలు ఇస్తే నేను తెచ్చుకుంటానండీ, ఇవ్వరూ" ఎంతో గోముతోటి అడిగింది రాజేశ్వరి.

అప్పుడు మూడ సరిగా లేనట్లుంది స్వామికి. 'రేపు ప్రొడక్షన్ మేనేజర్ తోటి ఎట్లా చెప్పాలా' అని తలనొప్పి పుట్టేటంతగా ఆలోచిస్తున్నాడు. ఫ్యాక్టరీలో అతడు ఓ చిన్న తప్పుచేశాడు. అన్యమనస్కంగా అతను మోటారు చైన్లు తయారుచేసే కంపెనీలో లేబొరేటరీ అసిస్టెంట్‌గా క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ వున్నాను. చైన్లు తయారు కావడానికి వుపయోగించే 'పిన్'ని రిజెక్ట్ చేయబోయి 'ఓకే' చేశాడు. తర్వాతి షిఫ్టులో ఆ 'పిన్' తోటి చైన్లు తయారయిపోతాయి. చైన్ను టెస్ట్ చేస్తే ఆ విషయం పర్టిక్యులర్‌గా తెలిసిపోతుంది. అందుకే ఎన్ని తిట్లు తినాల్సి వొస్తుందోనని మథనపడిపోతూ వున్నాడు.

అట్లాంటి స్థితిలో భార్య చీర విషయమై ఏకరువు పెట్టేసరికి కోపం ముంచుకొచ్చింది స్వామికి. అట్లా కోపం రావడం సహజమేమో...

"అన్ని చీరలు వున్నాయ్. చాలదా? ఇంకొకటి కావాలి మళ్ళీ! మీ ఆడవాళ్ళకి ఎన్ని చీరలున్నా దాహం తీరదు" అని కస్సుమంటూ లేచాడు. నిజానికి భార్యకెన్ని చీరలున్నాయో తెలీని అతగాడికి నోటికొచ్చిందేదో అనేశాడు.

"ఎన్ని వున్నాయండీ! నాలుగేగా వాడుకోడానికి. అయ్యి అయినా ఇవాళో, రేపో అన్నట్లూ వున్నాయ్. దాపుడికి వుంచుకున్నవి ఇంట్లో ఎట్లా వాడను" అందామె నెమ్మదిగానే. ఓ పక్క ఆమె భర్త తనమీద అట్లా కోపంతో మాట్లాడటాన్కి భయపడుతుంది. ఎన్నిసార్లడిగినా అతడు "రేపు... రేపు" అంటూ వుండేసరికి ఆమెకారోజు ఎలాగైనా సాధించాలని పట్టుదల వహించివుంది.

"దాచి పెట్టుకుంటావో, కట్టుకుంటావో నాకు తెలీదు. ఇప్పుడు మాత్రం పైసా కూడా ఇవ్వను. విసిగించకుండా నీ పని చూసుకో పోయి" అన్నాడు చీరాకుపడ్తూ.

"అయితే మీరే తీసుకురండి. నాకెవు డబ్బులివ్వద్దు" అందామె వొదలకుండా. భర్త మనస్థితి ఆమెకి సంవత్సర కాలంలో ఏమీ అర్థం గాకుండా వుంది. అందరు భర్తలూ ఇట్లా భార్యల్ని వేపుకుతింటారా! తన తండ్రి కూడా ఇంతే! చీటికీ మాటికీ తిట్టడం చేస్తూవుంటాడు. కొట్టే సాహసం లేక.

"ఇదుగో రాజేశ్వరీ! నన్ను రెచ్చగొట్టకు" అతడి కళ్ళు ఎరుపెక్కిపోయాయి.

"ఎన్నిసార్లడిగినా ఇట్లా అంటానే వున్నారు. నేనేమడిగాను ఒక్క చీర. అదీ ముప్పయి అయిదు రూపాయల చీర. దాపుడివయినా అన్ని మా వాళ్ళు పెట్టినవే. కానీ మీరొక్కటయినా కొన్నారూ. ఏం చేతకాదు కానీ, అంటే మాత్రం రోషం ఊరికె వస్తోంది" అని అతడి అభిమానం మీద చురక వేసింది. ఇంక నిలువరించుకోలేపోయాడు.

"గెలిచేస్తూ వున్నావు కదూ! అవును నేను చవటనే. నేనేమీ నిన్ను చీరల్లో ముంచెత్తలేను. పూవుల్తోటి పూజించలేను. ముప్పయి అయిదు రూపాయల్తోటి చీర కొనివ్వలేను. అందుకే ఫో... అయి కూడా మీ వాళ్ళనే పెట్టమని అడుగు. ఇంకోటి కూడా చెప్పు. నీ భర్త ఎందుకూ కొరగానివాడని... ఛీ... ఛీ" అంటూ బట్టలు వేస్కొని పోబోతూ వుంటే రాజేశ్వరి అతడికి అడ్డుపడింది. తోసేసి ఆమైనే పోయాడు స్వామి.

పిచ్చివాడయ్యాడు స్వామి. తనకే ఇన్ని బాధలు ఎందుకు రావాల్నా, అర్థం చేసుకొని భార్యతోటి ఎట్లా కాపురం చేయాల్నా, ఒకరి కింద భయపడ్తూ ఎందుకు పనిచేయాల్సి రావాల్నా అని వ్యథ చెందుతూ అసహనంతోటి రోడ్డువెంట నడుస్తూ వున్నాడు. అతడి బాధల్నేవీ పట్టించుకోలేదు పైనున్న సూర్యుడు. ఎండకి మరింత కమిలి పోయింది అతడి మొహం.

బాగా దప్పికగా అనిపించింది. ఎదురుగా కూల్‌డ్రింక్ షాపులో స్ట్రాల తోటి కూల్‌డ్రింక్స్ పీలుస్తూవున్న మనుషుల్ని చూడగానే అతడి కాళ్ళు తిన్నగా అందులోకి లాక్కుపోయాయి. గోల్డ్‌స్పాట్ తాగాక గొంతు, నోళ్ళు చల్లగా అనిపించాయి. అందులోనే కొంచెం సేపు కూర్చుని లేచి బయటపడ్డాడు.

కొంత సేపయ్యాక ఆకలి వేసింది. ఇంటికి వెళ్ళడం అతడికి మనస్కరించలేదు. భార్యని ఎట్లాగైనా బాధించాలని అతడి మనసులో తోస్తూ వుంది. 'తనని అవమానపరుస్తుందా, తను రాకపోతే దాని పొగరణుగుతోంది అనుకొని హోటల్లో భోజనం చేసేశాడు.

ఎన్నడూ లేంది పక్కనే వున్న కిళ్ళీషాపుని చూసేసరికి కిళ్ళీ వేసుకోవాలనిపించింది. కిళ్ళీ కట్టించుకొని అక్కడనే రెండు ఫిల్టర్ సిగరెట్లు కూడా తీసుకున్నాడు.

కిళ్ళీ నములుతో తల పక్కకి తిప్పేసరికి పుస్తకాల షాపులో ఓ పత్రిక మీద ఇంతింతేసి అక్షరాలు కన్పించాయి. 'ఫలానా రాజకీయ నాయకుడి తోటి ఫలానా ప్రముఖ హీరోయిన్ రాసలీలలు' అంటూ కుతూహలం నరం నరం ఇంజక్ట్ అయిపోయింది స్వామిలో. ఆ పుస్తకం కొని, ఆ సమాచారాన్నంతా చదివిందాక మనసాగలేదు.. ఆ పత్రికలో వున్నవన్ని దాదాపు అట్లాంటి సెక్స్ కబుర్లే.

అది చదివేసరికి కామపరమైన ఆలోచనల్తోటి అతడి మనసు నిండిపోయింది. తనువూగిపోయింది. 'జయరామ్' లో 'మంచి' మళయాళం సినిమా ఆడ్తూవున్నట్లు అతడికి తెలుసును. సిగరెట్ కాలుస్తూ అట్లా నడిచాడు. సినిమాలో లేకపోయినా ఎక్కడివో 'బిట్స్' కలిపి పిక్చర్‌తో మాయించారు. మరీ పురెక్కిపోయిందతడికి.

బయటకొచ్చాక అతడి దృష్టంతా అటూ, ఇటూ పోతూవున్న స్త్రీలమీద వుంది. అందరూ రాజేశ్వరి కన్నా ఎంతో అందంగా వున్నట్లు అనిపిస్తూ వున్నారు. లోకంలో ఇంతమంది సౌందర్యరాసులుంటే తనకి ఆ దిక్కుమాలిందెట్లా దాపురించిందా' అని బాధపడిపోయాడు. ఆ మత్తు ప్రభావం వొదిలిపోయేదాక లోకంలో ఎవరికీ జరగనంత అన్యాయం పెళ్ళి విషయంలో తనకి కలిగినట్లు ఆ క్షణాల్లో అతడు భావించుకున్నాడు.




"మన ప్రేమ గట్టిది అని ఎలా నిరూపించ మంటావ్ డార్లింగ్?" అడిగాడు ప్రియుడు.

మా బావ వల్ల వాకిప్పుడు 'మూడోనెల' డార్లింగ్.

నీవు నన్ను వెంటనే పెళ్ళి, చేసుకుని నిరూపించు!!! నీ ప్రేమ.

— ముత్యాలవెంకట్, భద్రాచలం.

"గవర్నమెంట్ జాబ్ వొచ్చేదాకా ఆగినట్లయితే ఎంత బాగుండేది. ఉద్యోగం వుంటే మహామహాలే తమ పిల్లనిస్తామంటూ రెక్కలు కట్టుకొని వాలే వారు. అప్పుడు తనకు నచ్చిన అమ్మాయిని వివాహం చేసుకునేవాడు" ఇట్లా రకరకాలుగా భావించుకుంటూ తనకు కలిగిన ఈ దురదృష్టానికి రాజేశ్వరిని నిందిస్తూ ఛాట్ భాండార్‌లో 'పాల్ భాజ', 'పానిపూరి'లు తిని రాత్రయ్యేదాకా అట్లా కాళ్ళు లాగేవరకూ తిరిగి, తిరిగి అలసిపోయి, ఇంక తనవల్లకాదనుకొని ఇంటి దారి పట్టాడు.

భార్య పెట్టిన భోజనం మౌనంగా తిని పక్కమీద వాలిపోయాడు. పక్కనే పడుకున్న రాజేశ్వరి "ఏమండీ!" అంటూ పిలిచింది.

తల తిప్పి చూశాడు స్వామి ఏమిటన్నట్లు. ఉదయం ఉన్నంత కోపం ఆమె మీద ఇప్పుడు లేదు. కొంత తగ్గిపోయింది.

"మీరు దేన్ని గురించో ఆలోచిస్తూ వుంటే చీర విషయమెత్తి మిమ్మల్ని కష్ట పెట్టాను. ఏమనుకో కండి" అమాయకంగా పసిపిల్లలా చెప్తూవున్న ఆమెవొంక కొన్ని క్షణాలు అట్లానే చూస్తుండి పోయాడు. అతడిలో కోపం ఇప్పుడు మచ్చుకైనా లేదు.

"రాత్రి దాకా మీరు రాకపోయేసరికి ఎంత దిగులు వేసిందో తెలుసా! భోజనానికి కూడా రాకపోయేసరికి నా మీద నాకే కోపం వేసింది. అందుకే నేను కూడా తినకుండా వుండిపోయాను. మీరు తినకుండా నేను తినడం తప్పనిపించింది. ఇంక మిమ్మల్నెప్పుడూ చీర తెమ్మని గానీ, డబ్బులివ్వమని గానీ అడిగి బాధించను. నన్ను మాత్రం మీరు ఇట్లా శిక్షించవొద్దు" అంటూ కన్నీళ్ళుకారుస్తూ వుంటే స్రాన్పడిపోయి, ఇంట్లోంచి వెళ్ళిన దగ్గర్నుండీ తనేంచేశాడో, భార్య గురించి ఎంత హీనగా ఆలోచించాడో, వృథగా తను ఎట్లా పాతిక రూపాయలపైనే డబ్బు ఖర్చు పెట్టాడో, హోటల్లో భోజనం, ఖుషీగా సినిమా ఎట్లా ఆనందిస్తూ చూశాడో అన్ని జ్ఞాపకానికొచ్చాయి.

తను తినలేదని రాజేశ్వరి తను కూడా తినకుండా తన కోసం అలమటిస్తూ వుంటే ఎంతగా ఎంజాయ్ చేసిందీ తలుచుకొని కుమిలి పోయాడు తను. ఈ రోజు చేసిన ఖర్చుకి ఇంకో పదిరూపాయలు పెడ్తే కట్టుడికి మంచి చీరే వచ్చేది. ఆలోచిస్తూ వుంటే స్వామికి తనెంత హీన మనస్కుడో తెలియవచ్చింది. పశ్చాత్తాపం తోటి కుంగిపోయాడు. భార్యని తాకటానికి కూడా అర్హత లేదనిపించింది. సంవత్సరం కాలేదు. అప్పుడే రాజేశ్వరి తన కంటికి పాతబడిపోయింది.

అతడు పరీక్షగా ఆమె ముఖంలోకి చూశాడు. అట్లాంటి అందమైన కళ్ళు, ఎర్రని బుగ్గలు, ఊరించే పెదవులు... ఎంత అందంగా వుంది అని అప్పుడనిపించింది.

తన కళ్ళేకేవో పొరలు కమ్మి, తన హృదయం మలినమయి రాజేశ్వరి గురించి అట్లా భావించాడు కానీ ఆమెకేమి? కానీ ఆమె యెడల తన ప్రవర్తన తను మగవాడినన్న అహంకారం ఆమెకెన్నో సార్లు తన మాటల ద్వారా, చేష్టల ద్వారా బహిర్గతం చేస్తూనే వున్నాడు. ఎంత కాలమని భరిస్తదామె? అందుకే ఈ రోజు బయట పడింది. అయినా తనదే తప్పయినట్లు మన్నించమని వేడుకుంటూ వుంది. హృదయం వేదనతో ద్రవిస్తూ వుంటే "ఈశ్వరీ! ఎంత మంచిదానివి నువ్వు. నేను నిజంగా చెడ్డవాడనే. అట్లా మాట్లాడవలసింది కాదు నేను. నా ప్రవర్తన తోటి ఎన్నిసార్లు నిన్ను బాధిస్తూ వొచ్చింది తలుచుకుంటనే సిగ్గుగా వుంది. అయినా సహిస్తూ వొచ్చావంటే నీకెంత దయవుందో నా మీద తెలుస్తోంది. ఇంకా నీ జాలి దృష్టితో నన్ను మరింత హీనుణ్ణి చేయకు. నా కళ్ళు ఇప్పుడు నిజం ఏమిటో గమనిస్తోన్నయ్ అంటూ బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాడు ఎంతో ప్రేమగా. అందులో దాహం లేని విషయం ఆ స్పర్శ ద్వారా ఆమెకి తెలిసింది.

ఎంతో సంతోషం తోటి అతడి ముఖం వొంక చూస్తుంటే...

"రేపు నీకు చీర తీసుకొస్తాను... నిజంగా" అన్నాడు నిజాయితీగా స్వామి. అంటూ దగ్గరగా భార్యని లాక్కున్నాడు.

"వొద్దులెండి. తర్వాతెప్పుడైనా తెచ్చుకోవచ్చు" అంటున్న భార్య పెదాలను తన పెదాలతో మూసివేసి... కొన్ని క్షణాల తర్వాత "నన్ను మరీ వేధించకు ఈశ్వరీ! నా దగ్గర డబ్బులున్నయ్. మరేం చెప్పకు... రేపు చీర తెచ్చేది ఖాయం" అన్నాడు. ఆ ముఖంలో ప్రతిఫలిస్తోన్న నిజాయితీ చూసి సంతోషంతోటి, తన ప్రవర్తనను మార్చు కుంటానన్న భర్త యెడల ప్రేమతోటి మనసూగిపో తూ వుంటే అతడ్ని గట్టిగా కావలించుకుంది.

ఆ రాత్రి ఆమె అందించిన సుఖం తొలిరాత్రిని మించినట్లు స్వామికి తోచింది.